

''కన్నకూతుళ్ల మెళ్ళో కళ్యాణమాల కళకళలాడేదెలా అని నువ్వే దిగులుగా గడ్డం కింద పిడికిలి బిగిస్తే ఇక మాలాంటి వాళ్ళు పిల్లల పెళ్ళిళ్ళేం చేస్తారు చెప్పు. సరే నాకంటే ఒకడే కొడుకు. ఎర్ర చొక్కా వేసి చేతికో ఇత్తడి బిళ్ల తగిలిస్తే వాడి బతుకువాడే బతుకుతాడు'' గుక్క తిప్పుకోకుండా అన్నాడు నలభీమం.

తనవంటిరంగు తన పేరులో లాకి లావత్తుని చేర్చింది. రైలింజన్నో బొగ్గులేయడం ఆగిపోయే రోజుల్లో ఉద్యోగంలో చేరి డీజిల్ బండి నడుపుతూ ఓ రోజు ఎర్రలైటు ఆకుపచ్చగా కనిపించి అదే పట్టాల మీద ముందున్న చెకింగ్ ట్రాలీ మీద ఎక్కినంత పనిచేయడంతో సస్పెండయ్యాడు నలభీమం. రెడ్‌లైట్ అద్దం పగిలుందనీ, ఎవరో పిల్లలాడిన పతంగి తెగి ఆ లైటుకి ఇరుక్కుందనీ, అది ఆకుపచ్చగా ఉందనీ యూనియన్ వాళ్ళు నోరు చేసుకున్నా లాభం లేక ఉద్యోగజీవితం పట్టాలు తప్పింది.

''పక్క సంపాదన లేని ఉద్యోగం ఉంటే ఎంత ఊడితే ఎంత'' అని భార్య సముదాయించడంతో పెళ్లి వంటల్లో గరిటె తిప్పుతూ గరిటె పట్టుకుని మకరతోరణం ఇంటికి వచ్చాడు.

నలభీమం జీవితం తలచుకొంటే గుండెలోతుల్లో కలుక్కుమంటుంది మకరతోరణానికి ఎందుకంటే తను రైల్లో టీసీ కాబట్టి. మూడొందల ముప్ఫయి మూడు పూవులుగా, ఆరొందల అరవయ్యారు కాయలుగా జీవితాన్ని ఎక్కువసేపు రైల్లోనే గడుపుతున్నాడు కాబట్టి.

మకరతోరణానికి అదిగో అబ్బాయంటూ ఎదురుచూసిన రెండు కాన్పుల్లో కవలలమ్మాయిలు పుట్టారు కాన్పూరులో. ఆ కోపంతో కాన్పూరు నుంచి హైద్రాబాద్‌కొచ్చాడు. ఇక్కడ సాటి టీసీలు ధైర్యం చెప్పినా ధైర్యం చేయలేకపోయాడు. అధిక సంపాదన, అధిక సంతానం అని ఎక్కడ సీబీఐ దాడిచేస్తుందేమోనన్న ముందు జాగ్రత్తతో జాగ్రత్తపడ్డాడు. ఆ విషయంలో ఇప్పటికే భార్య సాధింపులు భరిస్తూనే ఉన్నాడు. మొదటి జంటలకు రైలు కళా రంగంలో ఘనంగా పెళ్లి చేశాడు. రెండో జంట దగ్గరే సమస్య వచ్చిపడింది.

* * *

''ఇద్దరమ్మాయిల్ని ఒకేసారి ప్రేమించాను. ఇద్దరిక్కలిసి మూడుముళ్ళు వేస్తానంటే నలుగురిలో తలెత్తుకు తిరగడమెలారా'' అన్నాడు కె.కె.గట్టు కొడుకు విశ్వంభరతో.

ఏ పేరునైనా చించి కుదించి పడేసే బస్సు సంస్థలో కండక్టరు ఉద్యోగం చేస్తున్నాడు కంకర్లకొండగట్టు.

''బస్సుల్లో చిల్లర జోకులు తింటూ డిపోలో తలెత్తితే నరికి పోగులు పెడతారనే భయంతో బతుకు గడుపుకుంటూ గడిపే నిన్ను పట్టించుకునే నలుగురెవ్వరు నాన్నా?'' అన్నాడు కొడుకు విశ్వంభరతో.

ఉన్నదున్నట్లు ఫెళ్ళున అనడం విశ్వంభర అలవాటు.

ఆ అలవాటుతోనే ఓసారి అర్జంట్‌గా ఇంటర్వ్యూకి పిలుపు రావడంతో రైల్లో వెళ్ళాల్సి వచ్చింది. జనరల్ కంపార్ట్‌మెంట్‌లో కాలు పెట్టడానికి ఖాళీలేకపోవడంతో పక్క స్టేషన్లో మారొచ్చులే అని రిజర్వుడ్ కోచ్‌లో తలదూర్చాడు విశ్వంభర.

వందరూపాయలు జరిమాన వేసి రసీదివ్వకుండానే జేబులో వేసుకున్నాడు టీసీ.

''తెల్లప్యాంటు నల్లకోటు మెళ్ళో ఓ టై పైగా నీ జేబులు నింపుకునే ఉద్యోగానికి పోలీసుల కాపలా ఒకటి'' అన్నాడు విశ్వంభర.

ఎంత వానపడ్డా ఏంకాని ఓ జంతువుని తలచుకుని, దండం పెట్టుకుని–

''ఇంత ఖరాకండీగా మాట్లాడుతున్నావు మీనాన్న ఏం చేస్తున్నాడు బాబూ''

అడిగాడు టీసీ.

''మీ ఉద్యోగమే! కాకపోతే అలజడులలో కాలిపోగా మిగిలినబస్సుల్లో''చెప్పాడు విశ్వంభర.

''కాబట్టే నీ మాటలో అంత పంచ్ కొట్టుకున్నదన్నమాట'' ఊడిపడ్డ తన కోటు గుండీని విశ్వంభర చేతిలో పెడుతూ అన్నాడు టీసీ.

''ఇదెందుకు?'

''నీ మాట ప్రభావంలే గుర్తు ఇచ్చాను''

''మీ గుండీని నా గుండెల్లో దాచుకుంటాను'' అన్నాడు విశ్వంభర.

''అంత సెంటిమెంటెందుకో'' అదో మొహంతో అన్నాడు టీసీ.

''మీకు తెలియదులే'' అంటూ రైలుదిగాడు విశ్వంభర. ఆ టీసీ తనకు కాబోయే మామగారని తెలుసుకాబట్టి.

* * *

''నన్ననుకుని దాన్నీ దాన్ననుకుని నన్నూ ప్రేమించాడు వాడు. మా ఇద్దరికీ నచ్చాడు కాబట్టి మేం ప్రొసీడయ్యాం'' చెప్పారు మకరతోరణం కూతుళ్లు.

''ఏం రోజులో ఏంటో వాడూ వాడూ అంటారు. ఈ పిల్లలేంటో ఈ ప్రేమలేంటో ఏంటో'' అని నిట్టూర్చాడు మకరతోరణం.

''టీసీ ఉద్యోగం రాగానే ఒంటరిగా ప్రయాణిస్తున్న నన్ను వల్లో పడేసి వళ్ళో పడేసుకున్న మీకంటే నయమేలెండి నా పిల్లలు'' అంది భార్య గవాక్షం.

''నీ పిల్లలేవిటోయ్'' బెంబేలెత్తాడు మకరతోరణం.

''మాటవరసకన్నానులెండి. ఇంతకీ పిల్లల పెళ్ళికి ఒప్పుకున్నట్లేనా''

''ససేమిరా ఒప్పుకోను. ఒప్పుకోనుగాక ఒప్పుకోనంతే''

''నాన్నా, అమ్మను కూడా ముందు ససేమిరా అన్నావటగా'' అన్నారు పిల్లలు.

''అదెందుకే ఇప్పుడు-మా చెల్లెలు మెళ్ళో తాళికడతావా లేకపోతే నీ టైతోనే నిన్ను టై చేయమంటావా అని మామయ్య బెదిరిస్తే అదిరి పెళ్లిపీటల మీద పడ్డ గుర్తులు గుర్తుకొస్తాయి మీ నాన్నకు'' అంది భర్త టై సవరిస్తూ గవాక్షం.

''మా రైల్లో పల్లీలమ్ముకునే పిల్లని నమ్ముకున్నా సరిపోయేది నిన్ను చేసుకున్నాను'' గొణిగాడు మకరతోరణం.

''నాన్నా రైలుపట్టాల పక్కన తుప్పుపట్టిన ఇనపసామాగ్రిలాగా ఈ డైలాగు విడవడం విడిచిపెట్టవా'' అన్నారు పిల్లలు కోరస్‌గా.

* * *

తాంబూలాలు ఇచ్చిపుచ్చుకోడాలు దాకా వచ్చేవరకూ ఒక్కమ్మాయితోనే పెళ్లి అనే నిశ్చయం జరిగింది. శ్వాసపీల్చుకున్నాడు మకరతోరణం.

తన ఇంటిపేరు వంకర్లకావడంతో 'వంకర్లవారి పెళ్లి పిలుపు' అని ఆహ్వానాలు పంచాడు. తాడిపత్రి నుంచి రైల్లో తాటాకులు తెప్పించి పందిరి వేయించాడు. నలభీమం పాకం చేస్తున్నాడు. కంకర్లవారి పెళ్లి సందడి అనే బ్యానర్లు కట్టి నాలుగు బస్సుల్లో వియ్యాలవారు ఉయ్యాలలూగుతూ వచ్చారు.

* * *

మకరతోరణం అల్లుడిగారి కాళ్ళు కడిగే సన్నివేశాన్ని వీడియో తీస్తున్నారు.

''నా ఒక్కోకాలు రెండు రెండుసార్లు బిస్లెరీవాటర్‌తో కడగాల్సిందే. లేదంటే బుగ్గమీద పెళ్లిబొట్టు పూజారికి పెట్టి పారిపోతా'' అని మూడుభాషల్లో అన్నాడు పెళ్లికొడుకు హోదాలో విశ్వంభర.

''అయ్యా!నేనేం అనకుండా అంత మాటెందుకు ఇప్పుడే తెస్తా ఉండండి'' అని పట్టుబట్ట విప్పి యూనిఫాం వేసుకుంటున్నాడు మకరతోరణం.

''మరీ విడ్డూరం కాకపోతే కాళ్ళు కడిగే నీళ్లకు కూడా డ్యూటీ ఎక్కడమెందుకు లెండి, రండి. మా వాటర్‌ట్యాంకు నిండా నీళ్లున్నాయి'' అన్నాడు కెకె.గట్టు.

''ఏంటేంటి బావగారూ. మీ నీళ్లతోనే మీ అబ్బాయి కాళ్ళు కడగడమా!ఏదో అలవాట్లో పొరబాటయింది. త్రివేణీ సంగమం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన యాభై డ్రమ్ముల నీళ్లున్నాయి ఏకంగా వియ్యాలవారు స్నానాలు చేయొచ్చు'' అన్నాడు మకరతోరణం.

''కాళ్ల కడిగే నీళ్లతో స్నానాలంటారా. గుట్టమీద చెట్టెక్కుతా'' అలిగాడు కెకె.గట్టు. పెళ్లికొడుకు తండ్రికే కోపం రావడంతో మిగిలినవాళ్ళు చెట్లు వెతకడం మొదలుపెట్టారు.

''ఈ బస్సులు రైళ్ల వాళ్ల పెళ్లంటే జలవివాహాలేనా'' అన్నాడొకాయన.

''వివాహాలు కాదండీ వివాదాలు'' అన్నాడింకొకాయన.

''చాల్లెండి! పెళ్లిలో మీ నీళ్లముచ్చట్లు'' అంటూ వాళ్ల వాళ్ల భార్యలు వాళ్లని పక్కకులాక్కెళ్లారు.

* * *

''బావగారూ, మీ సర్వీసు మొత్తంలో ఎన్ని సస్పెండులు, ఎన్ని రిమూవల్స్ ఉన్నాయేంటి'' తీపిలో కొంచెం పులుపు కలిపి అన్నాడు మకరతోరణం.

''పదిరూపాయలు కలెక్టెడ్ అని ఓ సస్పెన్షన్, పావలా ఎక్సెస్ అని ఓ రిమూవల్ రుచి చూశాను'' చెప్పాడు కెకె.గట్టు.

''అదేం రూలండీ బాబో. పురెకు పుట్టిందే బుద్ధన్నట్లుగా'' అన్నాడు మకరతోరణం.

''బాబో పెద్దగా అనకండీ'' అటూ ఇటూ తడబడుతూ చూశాడు కెకె.గట్టు.

''ఏదెలా ఉన్నా నా సంపాదనంతా మీ అబ్బాయి కట్నం కింద కొట్టేస్తారనుకున్నా'' మకరతోరణం.

''డబ్బుదేముందండీ. ఎప్పుడెవరి దగ్గర ఉంటుందో, ఎప్పుడెవరి దగ్గరనుంచి ఊడుతుందో'' అంది కెకె.గట్టు భార్య లోలాక్షి.

''ఈ పెళ్లిలో మన పిల్లలు రైళ్లల్లో బస్సుల్లో ఫ్రీగా తిరగొచ్చా'' అంది మకరతోరణం భార్య గవాక్షం.

''అదనుకున్నంత తేలికేం కాదు. లెక్కలుంటాయి. పత్రాలుంటాయి'' చెప్పాడు మకరతోరణం..

''మీకు లెక్కలేంటండీ'' అన్నాడు కెకె.గట్టు.

''లెక్కల సంగతి తర్వాత ముందు నా వందరూపాయలు ముట్టినట్లు రసీదివ్వండి'' అన్నాడు కొత్తల్లుడి కొత్తదనంతో విశ్వంభర.

''అదేంటబ్బా! అల్లుడుగారేదో అర్థంకాని తిరకాసులో పెట్టాడు'' అన్నాడు మకరతోరణం.

తను దాచిపెట్టి ఉంచిన కోటు గుండీ మామగారి చేతిలో పెట్టాడు.

''ఈ గుండీ ఏంటో'' అడిగాడు మకరతోరణం.

ఆ గుండీ ఎలా వచ్చిందో వివరంగా చెప్పాడు విశ్వంభర.

''ఒకటో రెండో అయితే గుర్తుంటుంది. అనంత ఆటుపోట్లు తినే కోటులో గుండీల్లో ఓ బోడిగుండీ ఏం గుర్తుంటుంది చెప్పండి'' అని మకరతోరణం నిజంగా నిజం చెప్పడంతో నిజంగానే నివ్వెరపోయాడు విశ్వంభర.

★


శ్రీరస్తు శుభమస్తు

కాకతీయతో కళ్యాణమస్తు

**కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్**

103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక, అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.

ఫోన్ : 040-2374 7777, 09396 999 999



శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

FREE online registration & Free search

AN ISO 9001:2000 ORGANISATION

www.kaakateeya.com www.telugumarriages.com www.kannadamarriages.com www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టీసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com